

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు 8






కొల్లు రవీంద్ర చేస్తున్న దగాపై ఈ ప్రభుత్వాన్ని

# నిలదీస్తాం

నీ స్వార్థం కోసం వ్యాపారుల ఉసురు పోసుకోకు?

నేను ఊరు బాగుకోసం గతంలో రోడ్డు విస్తరణ చేయించా?

ఈరోజు ఎవరి బాగుకోసం మీరు ఈ రోడ్డు విస్తరణ చేయిస్తున్నావ్...?

మాజీ మంత్రి పేర్ని నాని

వివరాలు 2లో

కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ

# చుక్కలు చూపిస్తాం?

- ఇండెంట్ ప్రకారమే మద్యం కేటాయిస్తారని పేర్ని నాని తెలుసుకోవాలి?
- డిజిటల్ పేమెంట్లు పూర్తిగా నిలిపేసిందెవరో ప్రజల్ని కనుక్కుందాం రా?
- మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం కేసును పారదర్శకంగా విచారిస్తున్నాం?
- తప్పు చేసినోళ్లు, తప్పుడు ప్రచారం చేసినోళ్లకూ బుద్ధి చెప్పి తీరుతామన్న మంత్రి కొల్లు రవీంద్ర

## స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యకర జీవనం



హరిత విస్తీర్ణం పెంచడంలో చేయిచేయి కలుపుదాం

పునరుత్పాదక ఇంధన వనరులకు ప్రాధాన్యమిద్దాం

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే కొలికపూడి

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ : స్వచ్ఛమైన గాలితో మనం ఆరోగ్యకరంగా జీవన ప్రయాణం కొనసాగించవచ్చని.. ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులు వేస్తూ కాలుష్య కట్టడికి సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి మిగతా 2లో...



వాయు, శబ్ద కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో

## భాగస్వామ్యం కావాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ 2

### కొల్లు రవీంద్ర చేస్తున్న దగాపై

# ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తాం

**నీ స్వార్థం కోసం వ్యాపారుల ఉసురు పోసుకోకు?**

**నేను ఊరు బాగు కోసం గతంలో రోడ్డు విస్తరణ చేయించా?**

**ఈరోజు ఎవరి బాగుకోసం మీరు ఈ రోడ్డు విస్తరణ చేయిస్తున్నావ్...?**

**మాజీ మంత్రి పేర్ని నాని**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టి కమర్షియల్ కాంప్లెక్స్ కడతానంటే చూస్తూ ఊరుకునేది లేదు. తన కమర్షియల్ కాంప్లెక్స్ కోసం స్వార్థంతో రోడ్డు విస్తరణ చేస్తున్నారు. బలవంతంగా కొల్లు రవీంద్ర షాపింగ్ కాంప్లెక్స్ కట్టలేడు, కొల్లు రవీంద్ర చేస్తున్న పాపం. దగాపై ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తాం. చంద్రబాబుకి పిటిషన్లు పెడతాం హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. పోలీసులను ఉపయోగించి బలవంతంగా ఆర్యవైశ్యుల ఆస్తులు లాక్కోవాలని చూస్తే ఊరుకోం, కృత్తివెన్నులో 35 ఎకరాల ఆర్యవైశ్యుల ఆస్తులను కొట్టేశావ్, బెంగుళూరులో ఉన్న వారిపై అక్రమంగా కేసులు పెట్టావ్, జగన్ మళ్లీ అధికారంలోకి రాగానే కచ్చితంగా నీ అక్రమ కేసుల సంగతి తేలుస్తాం. బీచ్ లో ఫెస్టివల్ తప్ప బందరుకు నువ్వు చేసిందేంటి, మచిలీపట్నంలో రోడ్డు విస్తరణ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి, రోడ్డు పక్కనున్న బెల్లం కొట్టు సందు షాపులు తొలగించాలని దానికి సంబంధించిన పత్రాలు మున్సిపల్ ఆఫీసులో తయారు చేయించారని వివరించారు. ఈ తొలగింపుల పై రవీంద్రపైన తీవ్రమైన విమర్శలు ఎదురవుతాయని, ఆలోచనతో మూడు స్తంభాల సెంటర్ నుంచి బందరకోట వరకు రోడ్డు ఎక్స్టెన్షన్ పేరుతో తొలగింపుకు రంగం సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులతో టిడిపి కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో తయారుచేసిన మ్యాప్ ను మీడియాకు చూపించిన పేర్ని నాని, పేదల జోలికి వస్తే మాత్రం సహించేది లేదనే హెచ్చరికలు జారీ చేశారు. మచిలీపట్నంలో రోడ్డు పక్కన బడ్డీ కోట్లు పెట్టుకుని వ్యాపారం చేసుకుంటున్న వారిని తొలగించి నువ్వు చేసింది ఏంటని మండిపడ్డారు. మచిలీపట్నంలో నువ్వు కట్టుకునే ఇంటికి పర్మిషన్ ఉందా అని నిలదీశారు. సామాన్యుడు గృహం నిర్మించుకోవాలంటే మీ పార్టీ ఇన్చార్జికి లక్షలు డబ్బులు ఇస్తేనే ప్లాన్ అప్రూవల్ ఇస్తున్నారని, ప్రజలు తమ వద్ద గోడు వెళ్ళబుచ్చినట్లు వివరించారు. మచిలీపట్నంలో పోలీసులను అడ్డం పెట్టుకుని విన్యాసాలు రవీంద్ర చేస్తున్నాడని, పేర్ని నాని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ చిటికిన వేంకటేశ్వరమ్మ, మాజీ మోకా వేంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, కార్పొరేటర్లు మేకల సుబ్బన్న, లంక సూరిబాబు, వర ప్రసాద్ వతదితరులు పాల్గొన్నారు..

### కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ

# చుక్కలు చూపిస్తాం?

**ఇండెంట్ ప్రకారమే మద్యం కేటాయిస్తారని పేర్ని నాని తెలుసుకోవాలి?**

**డిజిటల్ పేమెంట్లు పూర్తిగా నిలిపేసిందెవరో ప్రజల్ని కనుక్కుందాం రా?**

**మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం కేసును పారదర్శకంగా విచారిస్తున్నాం?**

**తప్పు చేసినోళ్లు, తప్పుడు ప్రచారం చేసినోళ్లకూ బుద్ధి చెప్పి తీరుతామన్న మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో ఘటనలపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ జరిపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను గుంటూరులోని ల్యాబ్‌కు పంపించామన్నారు. ల్యాబ్ రిపోర్టుల ప్రకారం.. మద్యం కల్తీ నిజమేనని, అయితే గతంలో ఉన్నట్లుగా ప్రమాదకరమైన రసాయనాలు ఏవీ నిర్ధారణ కాలేదన్నారు. నివేదికలు బయటకు రాకముందే.. వైసీపీ నేతలు, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన రావు స్పష్టం చేశాడు. జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నం, మొలకలచెరువులో మద్యం కల్తీ చేసినట్లు తెలిపాడు. అదే సమయంలో జనార్ధన్ రావు తన ఇంటికొచ్చినట్లు జోగి రమేష్ కురీడా అంగీకరించాడు. కల్తీ మద్యం కేసులో వైసీపీ నేతల పాత్ర, ప్రభుత్వంపై చేసిన కుట్ర బయటపడుతుండడంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు కుట్రలు చేస్తున్నారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం రాష్ట్రంలో అమలు కావడం లేదని పేర్ని నాని చెప్పడం హాస్యాస్పదం. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థ 2014-19 మధ్యనే తీసుకొచ్చాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019-24 మధ్య మొత్తం వ్యవస్థను నాశనం చేశారు. గత ఐదేళ్లు కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. జగన్ రెడ్డి అరాచకం ఏ స్థాయికి చేరిందంటే. తన కల్తీ మద్యం అమ్మకాల కోసం ఏకంగా టార్గెట్లు పెట్టి మరీ ప్రభుత్వ షాపులకు కల్తీ మద్యాన్ని తరలించారు. అలాంటి వారు కూటమిపై నిందలేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. పేర్ని నాని ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదు. రాష్ట్రంలో రూ.99 మద్యం బ్రాండ్లు ఆపేశామని చెప్పడానికి పేర్నినానికి బుద్ధి ఉందా. రాష్ట్రంలో 20శాతానికి పైగా అమ్మకాలు ఆ బ్రాండ్లే జరుగుతున్నాయనే విషయం తెలుసుకోవాలి. మద్యం షాపు నిర్వాహకులు పెట్టిన ఇండెంట్ ప్రకారమే సరఫరా జరుగుతుంది తప్ప. గత ప్రభుత్వంలో ఉన్నట్లుగా బలవంతంగా కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన రుద్దే పరిస్థితి ఉండదనే విషయం పేర్ని తెలుసుకోవాలన్నారు. గత ఐదేళ్లు ఏపీలోని కల్తీ మద్యం తాగలేక పొరుగు రాష్ట్రాల నుండి మద్యాన్ని తీసుకొచ్చారు. ఫలితంగా రాష్ట్రంలో ఏపీలో మద్యం ఆదాయం పోయింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం సరిహద్దు జిల్లాల్లో 40-60 శాతం అమ్మకాలు పెరిగాయి. సరిహద్దుల్లో ఒక్క బాటిల్ కూడా ఏపీకి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇన్ని వాస్తవాలు కళ్ల ముందు కనిపిస్తున్నా. పచ్చి అబద్దాలు చెప్పడానికి జగన్ రెడ్డి అండ్ కో సిగ్గుపడాలి. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రజల్ని భయంభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు. తప్పులు చేసి ఆ తప్పిదాలను ప్రజల నెత్తిన రుద్దాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో మద్యం కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము. అందుకే ఏపీ సురక్షా యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ స్కాన్ చేస్తూ.. కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షిస్తున్నాం. కల్తీపై మాట్లాడే ఏ వైసీపీ నాయకుడైనా.. చెక్ చేసుకోండి. యాప్ ఓపెన్ చేసిన రోజు నుండి లక్షలాది మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. కానీ ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం. మీలా కల్తీని ప్రోత్సహించ బోం. మద్యం కల్తీ కేసులోని నేరస్తులందరిపైనా చర్యలుంటాయి. మద్యం కేసు వెనుక వైసీపీ నేతల భారీ కుట్ర క్రమంగా బయటపడుతోంది. కల్తీ మద్యం కేసులో ఉన్న పాత్రధారులు సూత్రదారులందరికీ బుద్ధి చెప్పి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు.

# స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యకర జీవనం

(మొదటిపేజీ తరువాయి)



శ్రీనివాసరావు అన్నారు. అక్టోబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం స్థానిక రైతులకు కిలో రూ. 10కే వర్మీ కంపోస్టును అందజేశారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ, వైద్య ఆరోగ్యశాఖ, పీఎం సూర్యఘర్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర @ 2047 సాకారానికి ముందడుగుగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసరముందని.. ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించడం, విస్తృతంగా మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడం, పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించే విధానాలను అనుసరించడం, పంట అవశేషాల్ని కాల్చకుండా నివారించడం వంటివి పాటించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఈ రోజు క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) ఇతివృత్తంతో కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. మన దైనందిన జీవితంలో పర్యావరణహిత మార్గాలను అనుసరించడం ద్వారా మన భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అత్యంత విలువైన బహుమతిగా అందిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**పర్యావరణహిత దీపావళిని జరుపుకుందాం..**

**శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

పర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. కాలుష్యాన్ని కట్టడి చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో పాటు వివిధ అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా పర్యావరణహితంగా దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుందామని, నిత్య జీవితంలో పర్యావరణహిత విధానాలను అనుసరిద్దామని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహ కంపోస్టు పిట్‌తో పాటు ఇంకుడు గుంతల పనులను ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయం పై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ-బైక్, సైకిళ్ల ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. గ్రీన్ అంబాసిడర్లతో పాటు తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా ఇస్తూ వ్యర్థాల నిర్వహణలో కీలక భాగస్వాములవుతున్న మహిళలను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, ఎంపీపీ జి.భారతి, గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాసరావు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామ పెద్దలు ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వాయు, శబ్ద కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అవసరం మేరకే వాహనాలు ఉపయోగించి, వాయు, శబ్ద కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాయు, శబ్ద కాలుష్య రహిత సమాజం నిర్మాణంపై శనివారం ఉదయం ఆయన మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నుండి కోనేరు సెంటర్ మీదుగా మూడు సంభాల సెంటర్ వరకు అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన సైకిల్ తొక్కుతూ నగర పౌరులకు అవగాహన కల్పించారు. నగరంలో మూడు స్థంబాల సెంటర్ వద్దకు చేరుకుని అందరి చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రతి ఒక్కరీ దగ్గర సొంత వాహనాలు ఉండేవి కావని, దగ్గరి ప్రాంతా లకు సైకిల్ లేదా కాలినడకన వెళ్లేవారని, దీనివల్ల మంచి ఆరోగ్యం పొందడంతో పాటు వాయు, శబ్ద కాలుష్యం లేకపోవడం వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరిగిందని నాటి పరిస్థితులను ఆయన వివరించారు. ప్రస్తుత రోజుల్లో వాహనాల వినియోగం రోజురోజుకు పెరిగి, వాయు, శబ్ద కాలుష్యం పెరిగిపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. దానికి తోడు ఏసీలు, రిఫ్రిజిరేటర్ల వినియోగం పెరగడంతో అధిక విద్యుత్ వినియోగం పెరగడం వెరసి ఏసీలు, ఫ్రిజ్‌ల నుంచి ఓజోన్ పొర క్షీణత, గ్లోబల్ వార్మింగ్‌కు కారణమయ్యే గ్రీన్‌హౌస్ వా యువుల విడుదల వల్ల పర్యావరణ హాని కలుగుతుందని వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఆధారిత వాహనాల వినియోగాన్ని తగ్గించి విద్యుత్ వాహనాల వైపు ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

**అన్న క్యాంటీన్లో అల్పాహారం తీసుకున్న జిల్లా కలెక్టర్..**

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో శనివారం ఉదయం సైకిల్ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను సందర్శించి స్వయంగా అల్పాహారం తీసుకున్నారు. క్యాంటీన్లో అల్పాహార నాణ్యతను పరిశీలించేందుకు ఆయన టోకెన్ తీసుకుని ప్రజలతో కలిసి తిన్నారు. కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, హౌసింగ్ ఇంచార్జ్ పిడి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మీ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితర జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లిప్‌కార్ట్ బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ సందర్భంగా

# అద్భుతమైన డీల్‌లతో పండుగ సీజన్‌ను వెలిగిస్తున్న మోటరోలా




విజయవాడ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ : మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ అత్యంత విశ్వసనీయ ఏఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ 2025కి ప్రత్యేకంగా ధరల సమూహాలలో తన అత్యంత ప్రజాదరణ పొందిన స్మార్ట్‌ఫోన్‌లపై భారీ కాలాను గుణ డిస్కౌంట్లను ప్రకటించింది. #BigBangDiwali Saleలో భాగంగా, మోటరోలా మన్నికలో తన సరికొత్త పురోగతులను అపూర్వమైన ధరలకు లక్షలాది మంది వినియోగదారులకు అందిస్తోంది. ఈ పరికరాలు బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ అంతటా అన్ని వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఈ సీజన్‌లో అత్యుత్తమ ఆఫర్‌తో ప్రారంభించి, రూ.29,999 ధరకు రిటైల్ అయ్యే మోటరోలా ఎడ్జ్ 60 ప్రో (8+256 జిబి మోడల్)ను ఇప్పుడు రూ.24,999 పండుగ ధరకు కొనుగోలు చేయవచ్చు, దీనితో రూ.25కె లోపు అత్యంత అద్భుత మైన ఫ్లాగ్‌షిప్‌గా ఇది నిలిచింది. మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్ అధునాతనత, మన్నిక, తదుపరి తరం ఏఐ పనితీరు యొక్క ఆదర్శ సమ్మేళనాన్ని కలిగి ఉంది. ఇప్పుడు రూ.18,999 (8+256జిబి), రూ.20,999 (12+256జిబి) ప్రత్యేక పండుగ ధరలకు అందుబాటులో ఉంది. రూ.15కె లోపు తిరుగులేని విలువను కోరుకునే వినియోగదారులకు మోటో జీ96 5జి ప్రీమియం డిజైన్, సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్ల కచ్చితమైన మిశ్రమాన్ని అందిస్తుంది. రూ.14,999 (8+128జిబి), రూ.16,999 (8+256జిబి) ప్రత్యేక పండుగ ధర తో, ఇది సాధారణ ధరపై రూ.3,000 వరకు ఆదా చేస్తుంది.

బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ కోసం, మోటరోలా రేజర్ 60 (8+256 జిబి) రూ.39,999 పండుగ ధరకు లభిస్తుంది, ఇది దాని ప్రారంభ ధర నుండి రూ.10,000 భారీ తగ్గింపు. స్మార్ట్‌ఫోన్‌లకు మించి విస్తరిస్తూ, మోటరోలా తన పర్యావరణ వ్యవస్థ ఉత్పత్తులలో అద్భుతమైన పండుగ డీల్‌లను అందిస్తోంది. మోటో బడ్స్ లూప్ (స్వరోవ్స్కీ ఎడిషన్) ధర రూ.9,999. మోటో బడ్స్ లూప్, మోటో బడ్స్ బాస్ వరుసగా రూ.5,999, రూ.1,999 ధరలకు లభిస్తాయి. ఉత్పాదకత పరంగా పేరొందిన ప్రీమియం మోటో బుక్ 60 ప్రో ధర రూ.54,990. రూ.40కె లోపు ఉత్తమ ల్యాప్‌టాప్‌గా ప్రశంసించబడిన మోటో బుక్ 60, పాంటోన్-క్యూరేటెడ్ డిజైన్‌లతో ఓ ఎల్ ఈ డి బ్రిలియన్స్‌తో రూ.39,990 ధరకు లభిస్తుంది.

# విజయవాడలో ప్యూర్ దీపావళి వేడుకల్లో అనాథ పిల్లల్లో ఆనందం వెల్లివిరిసింది







విజయవాడ మేజర్ న్యూస్ : ప్యూర్ (పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్) బృందం 40 మంది అనాథ పిల్లలతో కలిసి దీపావళిని హృదయపూర్వకంగా జరుపుకుంది. నృత్యం, పండుగ విందు, దీపాలు, పటాకులతో ఆ రోజు ఆనందంతో నిండిపోయింది. ఈ వేడుక ద్వారా పండుగ సమయంలో పిల్లలకు సమాజం, ఆనందం, కలిసివుండే భావనను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్యూర్ వ్యవస్థాపకురాలు, సిఇఓ డాక్టర్ శైల తల్లూరి, సన్నిశ్రీ, అంకరాజు, గోపీ, దేవిశ్రీ, స్నేహలత, భావన, తేజస్వి, సరిక, తబస్సుం లతో కలిసి ఈ వేడుకను విజయవాడలో నిర్వహించారు. పిల్లలందరికీ పండుగ ఆనందాన్ని పంచుతూ ఆత్మీయత, నవ్వులతో నిండిన వాతావరణాన్ని సృష్టించారు. "ఈ దీపావళి ప్రతి పిల్లవాడు పెద్ద కుటుంబంలో భాగమని వారికి గుర్తు చేయడమే మా ఉద్దేశ్యం," అని డాక్టర్ తల్లూరి అన్నారు.

"ప్యూర్ లక్ష్యం ఎప్పుడూ విద్యకు ఉన్న అడ్డంకులను తొలగించడం, కరుణ, సహకారం, సాధికారత ద్వారా అం దరికీ సమాన అవకాశాలను సృష్టించడమే. ఇలాంటి క్షణాలే మా ప్రయాణానికి అర్థం ఇస్తాయి." ప్రస్తుతం ప్యూర్ భారత్ అంతటా 35 షెల్టర్ హోమ్స్‌కి విద్య, జీవన నైపుణ్యాలు, భావోద్వేగ సహాయాన్ని అందిస్తోంది. 300 యూత్ హబ్‌లు, ప్యూర్ యూత్ గ్లోబల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాల ద్వారా యువతను మార్పుకు నాయకులుగా తీర్చిదిద్దే దిశగా తమ సేవలను విస్తరిస్తోంది.

# దీపావళిని సురక్షితంగా, ఆనందంగా జరుపుకోండి

## బాణాసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

విజయవాడ మేజర్ న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా కాల్చే బాణాసంచా విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా కంటి విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎల్‌వీపీ ఈ ఐ వైద్యులు సౌజన్య ఉయ్యూరు సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా కాల్చే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శనివారం విజయవాడ ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో, విజయవాడ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అత్యవసర సేవల ఇంచార్జి డాక్టర్ సౌజన్య ఉయ్యూరు మాట్లాడుతూ ముఖ్యంగా భద్రతతో కూడిన దీపావళిని సురక్షితంగా జరుపుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ పండుగలో అత్యంత ఆనందంతోపాటు ప్రమాదం కూడ పొంచి ఉందని గమనించాలి అన్నారు. ఒకవేళ ప్రమాదవశాత్తు కంటికి గాయం అయితే తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆమె సూచించారు. కంటికి గాయమైతే సున్నితంగా శుభ్రం చేసి, కంటిలో ఏదైనా నలకలు ఉంటే, వాటిని శుభ్రమైన నీరు లేదా సెలైన్ తో శుభ్రం చేయాలి తప్ప కంట్లో నలకలు తొలగించటానికి ఇంట్లో ఏదైనా ఇతర పదార్థాలను ఉపయోగించరాదు అన్నారు. గాయపడిన కన్ను మూసి ఉంచాలి, గాయపడిన వ్యక్తిని వెంటనే కంటి సంరక్షణా నిపుణులు వద్దకు తీసుకు వెళ్ళాలి అన్నారు. గాయపడిన కాంతిని రుద్దటం నలపటం చేయకూడని ఇది గాయాని మరింత తీవ్రం చేస్తుంది అన్నారు. నేత్ర వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఇంటి వైద్యం చేయటం మానుకోవాలని, దీనివలన ఒకోసారి చూపు కోల్పోవలసి వస్తుంది అన్నారు. కంటికి గాయం అయిన వ్యక్తీ చేత డ్రైవింగ్ చేయించకూడదు అన్నారు. దీపావళి టపాకాయలను అధీకృత తయారీదారులు నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, వాటిని పిల్లలకు అందకుండా, గ్యాస్ సిలెండర్, ఆయిల్ డబ్బాలు లేదా మండే స్వభావమున్న పదార్లాలకు దూరంగా ఉంచాలన్నారు. పిల్లలు టపాకాయలు కాలుస్తున్నపుడు పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, బాణాసంచాను బహిరంగ ప్రదేశంలో మాత్రమే దూరంగా ఉండి కాల్చాలి అన్నారు. కళ్ళకు కళ్ళజోడు ధరించటం, లూజుగా ఉండే సిల్క్ వస్త్రాలు ధరించకపోవటం మంచిదన్నారు. టపాకాయలు కాల్చే ప్రదేశంలో రెండు బకెట్లలో చల్లని నీరు ఉంచుకుంటం చేయాలని, టపాసులు చేతితో పట్టుకుని కాల్చరాదు. పేలని టపాకాయ మీదకు వంగి ఊద వద్దు. కొవ్వొత్తులు, దీపపు ప్రమిదలు వగైరాకు బాణాసంచాను దూరంగా ఉంచాలన్నారు. దీపావళిని సురక్షితంగా, ఆనందదాయకంగా జరుపుకోవలని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అందరికి శుభాకాంక్షలు తెలియచేస్తుందన్నారు. ప్రజలు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటె విజయవాడ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లు 086667 12009, 086667 12020, 080995 12020 లలో సంప్రదించాల్సిందిగా కోరారు.



## స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం

రెడ్డిగూడెం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం జరుపు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం రాష్ట్రమంతటా అన్ని గ్రామ పంచాయతీలలో అన్ని శాఖల ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రమణ అన్నారు. ఈ అక్టోబర్ నెల థీమ్ అయిన స్వచ్ఛమైన గాలి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను వినియోగించుట, విరివిరిగా మొక్కలు నాటడం సోలార్ విద్యుత్తును వినియోగించడం కార్యక్రమాల అవగాహన కొరకు రెడ్డిగూడెంలో ర్యాలీ నిర్వహించి, కంపోస్ట్ పిట్ తవ్వించడమైనది, అనంతరం పర్యావరణ పరిరక్షణకు అందరూ బాధ్యత వహించాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి. ప్రభాకర్ రావు, ఉపాధి హామీ పథకం ఏపీవో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్ రామారావు, సచివాలయ సిబ్బంది సుభాకర్,పుల్లారావు, రంగా కుమారి, ప్రేమచంద్, ఎంజిఎన్ఆర్జిఎస్ ఎఫ్ఏ కుమారి, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధి హామీ పథకం కూలీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## కొండపల్లి మున్సిపాలిటీలో సీఎంఆర్ చెక్కులు పంపిణీ

జి.కొండూరు మేజర్ న్యూస్ : కొండపల్లి మున్సిపాలిటీలో మన శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సహకారంతో కొండపల్లి మున్సిపాలిటీలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బొమ్మ సత్యవతి కి 30028,కోటా చిన్న సంజీవ రావు కి 84748,షేక్ కాజా కి 53289,షేక్ అబ్దుల్ ఖాదర్ కి 118881 మొత్తంగా నలుగురికి 2,86,946 రూపాయలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఎండి అఫ్సర్, మేల్లంపూడి శ్రీనివాసరావు, షేక్. ఖాజా, మేకపోతుల బుల్లబ్బాయి, పల్లా ఆదినారాయణ, భయ్యా రామోజీ, ఉప్పలపాటి రాజ, అడుసుమిల్లి హరిబాబు తదితరులు లబ్ధిదారులతో కలిసి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి




హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివరాయల్ అన్నారు. బాపులపాడు మండలం కాను మోలు హైస్కూల్, ఎంపీపీ స్కూల్ ఆవరణలో రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5కోట్ల మొక్కలు నాటాలనే సంకల్పంతో కార్యాచరణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (వనాల అభివృద్ధి, అడవుల పెంపకం) కొమెరఅంకారావు సూచనలతో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్నట్లు అయన తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు వివిధఅంశాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, రామలక్ష్మి తదితర ఉపాధ్యాయులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాజ్మాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్యారేమీ ఉత్సవాలు



చల్లపల్లి, మేజర్ న్యూస్ : మహబూబ్ సుభానీ గ్యారేమీ ఉత్సవాలు స్థానిక తూర్పువైపు ఇస్లాం నగర్ లోని ఘనంగా నిర్వహించారు. గ్యారే మీ నెల పురస్కరిం చుకుని ముస్లిం సోద రులు తమ అభిమాన ప్రవక్త మహబూబ్ సుభానీని స్మరించుకుంటూ జెండా చెట్టు వద్ద నూతన జెండాలను ఏర్పాటుచేసి గంధం, ధుని సమర్పించారు. భారీ జెండాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలు, గు ర్రపు బండ్లపై ఉంచి పురవీధుల్లో తీన్మార్ వాయిద్యాల సందడితో భారీ ఊరేగింపు నిర్వహించారు. పెద్దసంఖ్యలో యువత పాల్గొని సందడి చేశారు. జెండా చెట్టు వద్ద ముస్లిం మహిళలు ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా శిబిరం




చల్లపల్లి, మేజర్ న్యూస్ : చల్లపల్లి లయన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్సు ర్వీస్ సెంటరులో శనివారం ఉచిత నేత్రపరీక్షా శిబిరం జరిగింది. విజయా ఆయిల్ కంపెనీ అధినేత దీంటకుర్తి రం గారావు ఆర్థిక సహకారంతో జరిగిన శిబిరంలో డాక్టర్ వెంకట్రావ్ 45మందిని పరీక్షించి 12 మందిని ఐఓఎల్ ఆపరేషన్లకు ఎంపికచేశారు. క్లబ్ అధ్యక్షుడు ముమ్మనేని నాని, ప్రతినిధులు నర్రా సాయిబాబు, జూపూడి సాయి, శంకర్రావు, శాస్త్రులు శిబిరాన్ని పర్యవేక్షించారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్ట్ రోడ్ నుండి మెడికల్ కాలేజ్ వరకు రహదారి నిర్మాణం సహా పలు అభివృద్ధి అంశాలపై మూడ మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులతో మంత్రి చర్చించారు.పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

## గుడివాడ డివిజన్ వాలీబాల్ జట్టుకు పీటర్సన్ ఎంపిక



**గుడ్లవల్లేరు అక్టోబరు 18 మేజర్ న్యూస్ :** 2025-26 సంవత్సరం వివిధ క్రీడల జిల్లా జట్ల ఎంపికలో భాగంగా గుడివాడ డివిజన్లోని 12 మండలాల విద్యార్థులలో నుండి డివిజన్ వాలీబాల్ జట్టుకు ఎంపిక శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగినది. 9 మంది విద్యార్థులు ఎంపికైన జట్టులో గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి వి.పీటర్సన్ ఎంపిక అయినాడు. జిల్లాలోని అన్ని డివిజన్లలో నుండి ఎంపిక కాబడిన విద్యార్థులలో జిల్లా జట్టును అక్టోబర్ 21వ తేదీన ఎంపిక చేయడం జరుగుతుంది. డివిజన్ వాలీబాల్ జట్టుకు ఎంపికై జిల్లా జట్టుకు పోటీపడుతున్న వి. పీటర్సన్ ను, పి.ఈ.టి లు భూపాల్ రెడ్డి,రాధలను డైరెక్టర్ ఎన్.శ్రీనివాస మూర్తి, ప్రిన్సిపాల్ కుంజుమన్, వైస్ ప్రిన్సిపాల్ జి.ఎం సత్యబాబులు అభినందించారు.

## మొక్కలు నాటి సైకిల్ తొక్కుదాం - గ్రామ స్వచ్ఛతకు పాటుపడదాం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ అక్టోబరు 18 :** గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ ఆవరణయందు కార్యదర్శి ఎజెఎల్ నరసోంహారావు నేతృత్వంలో మూడో శనివారంలో భాగంగా సాస యాక్టివిటీ నిర్వహించడం జరిగింది. పంచాయతీ ప్రత్యేక అధికారి ఎండి ఇమ్రాన్ ముఖ్య అతిథిగా "స్వచ్ఛ గాలి" కాన్సెప్టుతో గాలి కాలుష్యం తగ్గిద్దాం - ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టిద్దాం అంటూ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కాలుష్య నివారణలో భాగంగా ఆరోగ్య కరమైన వాతావరణం సృష్టించడంకోసం అందరం సైకిల్ తొక్కుదాం అంటూ గుడ్లవల్లేరు పంచాయతీ, సచివాలయం -1,2 ల సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లో ప్రతి ఒక్కరూ గ్రామ స్వచ్ఛత కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, గుడ్లవల్లేరు విఆర్వో ఎస్ ప్రకాష్, పంచాయతీ సిబ్బంది శ్రీనివాసరావు, నాగరాజు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సైకిల్ పై విధులకు వచ్చిన జిల్లా కలెక్టర్., డీ ఆర్ ఓ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాయు,శబ్ద కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి అనే నినాదంతో ఉదయం సైకిల్ ర్యాలీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఇందులో భాగంగా కార్యాలయం విధులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ,జిల్లా రెవిన్యూ అధికారి చంద్రశేఖర రావు పలువురు జిల్లా అధికారులు సైకిల్ పై వచ్చారు.

# పిహెచ్‌సిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### నేటి దినపత్రిక సూర్య కథనంతో స్పందించిన జి కొండూరు మండల పంచాయతీ అధికారులు








**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు పిహెచ్ సి సెంటర్లో పారిశుధ్యం పేరుకుపోవడంతో ఇటీవల నేటి దినపత్రిక సూర్యలో కథనం ప్రచురితమైంది. గవర్నమెంట్ హాస్పిటల్‌లో పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడం, ప్రహరీ గోడ కూలడం, విద్యుత్తు లైన్ల వల్ల ప్రమాదం పొంచి ఉండటం పేషెంట్లకు జి కొండూరు గవర్నమెంట్ హాస్పిటల్ నరకప్రాయంగా మారిందని కథనంలో పేర్కొనడం జరిగింది. కథానికి స్పందించిన గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది మండల అధికారులు పంచాయతీ అధికారులు హాస్పటల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా శనివారం హాస్పటల్లో నీ పిచ్చి చెట్లను డ్రైనేజీలను హాస్పటల్ కాంపౌండ్ మొత్తం శుభ్రపరుస్తున్నట్లు డాక్టర్ విశ్వ చైతన్య, పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వర రావు పర్యవేక్షణలో హాస్పిటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రపరుస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది ఆశా వర్కర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానికులు హాస్పటల్ ప్రాంగణం పరిశుభ్రం పట్ల పేషెంట్లు స్థానికులు చుట్టుపక్కల నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించటమే ధ్యేయం

### ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు




**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం గ్రామ సర్పంచ్ వేంపాటి రజనీ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, ప్రజల సమక్షంలో స్థానిక సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కే శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజా సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, డ్రైనేజ్, సీసీ రోడ్లు నిర్మాణం తో పలు అభివృధి కార్యక్రమాలను అధికారులు దృష్టికి తీసుకు వెళ్లడమే కాకుండా గ్రామన్నీ అభివృధి పరిచే విధముగా నిధులను సమకూర్చుకొని గ్రామాన్ని అభివృధి పథంలో నడిపించే బాధ్యతను మనం అందరం తీసుకుందాం అన్నారు. ఎవరైనా వచ్చి గ్రామంలో ఉన్న సమస్యను చెప్పమని ఎమ్మెల్యే అడుగగా తెలుదేశం పార్టీ యువనాయకుడు సాధం నరసింహ యాదవ్ గ్రామంలో చెరువు కట్ట నుండి సర్పంచ్ వేంపాటి రజనీ ఇంటి వరకు జిల్లా పరిషత్ నిధులు ద్వారా రోడ్డు నిర్మాణం చేపట్టవలసి ఉన్నదని, అలానే గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు నిర్మాణం సుమారు 1500 మీటర్లు వేయాలని ఎమ్మెల్యే కు వివరించారు. సంబధిత అధికారులు తక్షణమే అంచనాలు వేసి నివేదిక తనకుపంపాలి అని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలానే సర్పంచ్ వెంపాటి రజనీ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను వివరిస్తూ పాత కొండూరు స్మశానం దగ్గర నుండి కుంట వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా నిధులను కేటాయించాలని, గ్రామంలో విద్యుత్ స్తంభాలు లేవు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అక్కడే ఉన్న విద్యుత్ శాఖ అధికారి పామర్తి నాగరాజు ను తక్షణమే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో నేనే నేరుగా ప్రజల సమక్షంలో సచివాలయంలో సమావేశాలు నిర్వహిస్తాననీ అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే.లక్ష్మీ, మండల అభివృద్ధి అధికారి బి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యుఎస్ అధికారి లక్ష్మీ, ఎ పి ఓ అనురాధ, ఎ పి ఎం యెహోషువ, ఉద్యాన శాఖ అధికారి బి నరేంద్ర టిడిపి,నాయకులు రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణా రెడ్డి,న్యాయంపల్లి రామకృష్ణ,గిరిజన నాయకులు బి గోపి రాజు, పిఎసిఎస్ చైర్మన్లు చిట్టిబాబు, హరిబాబు. ఏలీయా బాబు, శౌరి వివిధ గ్రామాలకు చెందిన టిడిపి గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదువుకోవాలి

### తల్లితండ్రులు, గురువులు పట్ల గౌరవభావంతో మెలగాలి

### ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యువతకు శిక్షణా కార్యక్రమాల ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తున్నట్లు పట్టాభి గ్రామీణ బ్యాంక్ శిక్షణ కేంద్రం జిల్లా డైరెక్టర్ బి. స్వర్ణ శ్రీ తెలిపారు. పట్టణ విజయానంద డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ఎచీవర్స్ డే- 2025 కు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. పురుషులకు మహిళలకు తమ వద్ద వేరువేరుగా శిక్షణ లు ఉన్నాయని పేర్కొన్నారు. 15 రోజుల నుంచి 45 రోజులు వరకు పలు అంశాల్లో పూర్తి స్థాయి తరగతి గ ది, శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రం కూడా అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు టాలీ తదితర కంప్యూటర్ కోర్సుల్లో కూడా శిక్షణ ఉంటుందని తెలిపారు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ఎంతో మంది యువత తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకున్నారని తెలిపారు. మచిలీపట్నానికి చెందిన ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశలో సమయపాలన సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం ముఖ్యమన్నారు. యువత విద్యార్థులు అవసరమైన మేరకు మాత్రమే సెల్ ఫోన్లు ఉపయోగిం చ కూని జ్ఞానము పెంపొందించుకోవాలని సూచించారు. తల్లితండ్రులు, గురువులు పట్ల గౌరవ భావంతో మెలగాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ టి. మధుసూదన్ రావు సమావేశానికి అధ్యక్షత వహించగా కళాశాల సెక్రటరీ జ్యోతిరాజ్, డైరెక్టర్ సుధీర్, విద్యాధర తదితరులు మాట్లాడారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యత్వం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డిగ్రీ మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో అకాడమిక్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# కృష్ణా జలాలు అందించాలి



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : కిడ్నీ బాధిత గ్రామాల్లో శుద్ధి చేసిన కృష్ణా జలాలు వెంటనే అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల డేవిడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు మండల కమ్యూనిస్టు పార్టీ కమిటీ సమావేశం శనివారం రామకృష్ణ మ్యాంగో మార్కెట్లో సగ్గుర్తి కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల డేవిడ్ మాట్లాడుతూ గ్రామాలలో శుద్ధి చేసిన కృష్ణా జలాలు కుళాయిలద్వారా ప్రతి ఇంటికి అందించాలన్నారు. కిడ్నీ వ్యాధి బారిన పడి బాధితులు పిట్టల్లా రాలిపోతున్న ప్రజా ప్రతినిధులకు అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని వారి మాటలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి అన్నారు. మరో ప్రాణం బలి కాకముందే మంచినీరు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని జూన్ ఆఖరి నాటికే పనులు పూర్తి చేసి శుద్ధి చేసిన మంచినీరు ప్రతి ఇంటికి అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు కానీ జూన్ నాటికి మంచినీరు అందించలేకపోగా మరో నాలుగు నెలలు అదనంగా సమయం తీసుకున్నారని నేటికీ మంచినీరు అందించే పరిస్థితి లేదన్నారు. ఇదిగో కృష్ణా జలాలు అందిస్తాం అదిగో కృష్ణాజలాలు అందిస్తామని రోజుకు ఒక మాట చెప్తున్నారు కానీ ఆచరణలో శూన్యమన్నారు.రోజు కొక కిడ్నీ బాధితుడు మృతి చెందుతుంటే పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో మంచినీరు అందించకపోతే కిడ్నీ బాదితులతో కలిసి మరో కార్యచరణకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ నాయకులు ఆయా గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, గోగులమూడి అంజిరెడ్డి, తేళ్లూరి సంగీతరావు,ఎస్ కే కరీముల్లా,పంబి మోహనరావు,దుబ్బాక శ్రీను, ఎం. వరలక్ష్మ పలువురు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి “మైత్రి” చేయూత



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక 24వ వార్డు, పాత రామన్నపేట పేట ప్రాంతానికి చెందిన జి. బాలకృష్ణ దంపతుల కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ చేయూత అందించింది. బాలకృష్ణ గత ఎనిమిదేళ్లుగా నరాల బలహీనత వ్యాధితో బాధపడుతూ కేవలం మంచానికే పరిమితమై ఉన్నారు. వారి భార్య కుమారి నగర పాలక సంస్థ పార్కులో అవుట్‌సోర్సింగ్ ద్వారా చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని భారంగా నెట్టుకొస్తున్నారు. బాలకృష్ణకి 100% డిజేబులిటీ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఏ విధమైన పెన్షన్ మంజూరు కాలేదని మైత్రి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వీరి దీన పరిస్థితి గమనించిన మైత్రి ఫౌండేషన్ సంస్థ ఆర్థిక పరిమితులను దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు. ఈ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, 2,500/-రూపాయల నగదు సాయం మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ తరపున అందజేయబడింది. జనసేన పార్టీ 24వ వార్డు ఇంచార్జ్ గంపల కృష్ణ బాలకృష్ణ పెన్షన్ మంజూరు కై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కె. వేణు కుమార్,గౌరవ అధ్యక్షులు ఏ.ఆర్.కె. ప్రసాద్, ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్, సభ్యులు రామకృష్ణ, సుధీంద్ర కుమార్, భవాని దేవి, చిత్ర, జనసేన నాయకులు గంపల కృష్ణ పాల్గొన్నారు. ఈ చేయూత ద్వారా బాధిత కుటుంబానికి కొంత బలం, స్థైర్యం, ధైర్యం, భవిష్యత్తుపై ఆశ చిగురించిందని మైత్రి ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# వాయు కాలుష్య నిరోధానికి, ద్విచక్ర వాహనాల, ఫోర్ వీలర్స్ వాడకాన్ని తగ్గిద్దాం.!




మచిలీపట్నం మేజర్ న్యూస్ : వాయు కాలుష్య నిరోధానికి ద్విచక్ర వాహనాలను ఫోర్ వీలర్స్ వాడకాన్ని వీలైనంతవరకు తగ్గిద్దామని, దగ్గర ప్రాంతాలు సైకిల్ పైన నడక ద్వారా చేరుకుందామని, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. శనివారం కానూరు పంచాయతీలోని పెద కానూరులో కృష్ణజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. “గోపు” గ్రామ ప్రజలతో, ఉద్యోగులతో స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. వాయు కాలుష్యం గురించి అవగాహన కల్పించారు. వాహనాలలో కాకుండా గ్రామస్తులు కాలినడకన కొంత మంది, సైకిళ్ళపై కొందరు సచివాలయం వద్దకు వచ్చి కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి ప్రజలందరు కట్టుబడి ఉండాలని, చెత్తను డస్ట బిన్ లో వేయాలని,ప్లాస్టిక్ వాడకం నిషేదించాలన్నారు. ఇంట్లో వర్షపు నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల వలన డెంగ్యూ వంటి విష జ్వరాలు విస్తరిస్తాయని, అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీ శ్రీహరి,దివి మహేష్ జనసేన, పి.రాము, బి.పెద్ద ఏడుకొండలు, ఎం.కృష్ణ మూర్తి, బోట్ల రాజేష్, విజయ్,బుక్ కీపర్లు, ఆశ వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరుని భక్తులకు అన్నసమారాధన

గుడ్లవల్లేరు అక్టోబరు 18 మేజర్ న్యూస్: డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. శనివారం దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్థప్రసాదాల్ని భక్తులు స్వీకరించారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## త్వరలో ఖాళీ పోస్టు భర్తీ చేస్తాం



ఏ.కొండూరు, మేజర్ న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు త్వరలో భర్తీ చేస్తామని జిల్లా వైద్యాధికారి సుహాసిని అన్నారు ఏ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మికతనికి నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. అలానే జనరల్ వాక్సినేషన్ ప్రక్రియ ఎల జరుగుతింది అని పి హెచ్ సి వైద్యురాలు డా. దివ్య ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ హాస్పటల్ కు వచ్చే ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు తో పాటు మొబైల్ ఫోన్ తీసుకొచ్చి హాస్పటల్ లో రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆమె సూచించారు.హాస్పిటల్ లో ఉన్న సూపర్వైజర్, ల్యాబ్ అసిస్టెంట్, ఫార్మసీ అసిస్టెంట్ ప్రభుత్వం ద్వారా నియామకాలు జరుగుతాయని పోస్టు విడుదలైన వెంటనే ప్రాథమిక వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఇచ్చే మందులు, డయాలసిస్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అనే విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి బిజెపి పెద్దపీట



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నం బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సయ్యద్ భాష కొండపల్లి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ షాబుఖారి దర్గాను సందర్శించారు. ఆస్థాన పీఠాధిపతులు అల్తాఫ్ రజా వారిని సాధనంగా ఆహ్వానించి ఇస్లాం సంప్రదాయం ప్రకారం సన్మానించారు. దర్గాలు ప్రార్థన నిర్వహించారు.



అనంతరం షాబుఖారి బాబా నిత్య అన్నదాన లంగర్ ఖానా లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బిజెపి మైనార్టీల సంక్షేమానికి పెద్దపెట్ట వేస్తుందని తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం సంక్షేమానికి నిధులు కేటాయించిందని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. దర్గాను సందర్శించడం సంతోషకరంగా ఉందని, నిత్య అన్నదానం చేస్తున్న అల్తాఫ్ బాబా సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, బిజెపి నాయకులు శివకృష్ణ, షేక్ రఖీబ్, దాము భవాని,కునాల యుగంధర్, శానపతి నాగమణి, ఉపాధ్యక్షులు బొర్రా ప్రవీణ్ కుమార్, వళ్ళేం కృష్ణా కుమారి,సోషల్ మీడియా ఇంచార్జ్ చీకటి స్వాతి పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరంలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయంలో లబ్ధిదారులకు టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారుఅనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి సిఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో సత్వరమే ఆర్థిక సహాయం అందుతుందన్నారు. మైలవరంలోని ఏం. సాగర్ రూ.30,800/- ఇస్లావత్ జగన్ లకు 42800/-లను చెక్కుల రూపంలో అందజేశారుఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగు యువత పాల్గొన్నారు తెలుగు యువత పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు విజయవంతంగా నిర్వహించాలి

**చల్లపల్లి, మేజర్ న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు విజయవం తంగా సేకరించి రైతులకు మెరుగైన సేవలందించేం దుకు అందరూ సమాయత్తం కావాలని చల్లపల్లి, మోపిదేవి తహసీల్దార్లు డి. వనజాక్షి, ఎం. హరినాధు కోరారు. చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో శనివారం చల్లపల్లి, మోపిదేవి మండలాల ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి శిక్షణా కార్యక్రమ నిర్వహించారు. చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ, జిల్లా పౌరసరఫరాల శాఖ టెక్నికల్ అసిస్టెంట్లు, కె. భారతి, కె.అరుణలు ధాన్యం సేకరణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు మాట్లాడుతూ, ధాన్యం సేకరణలో నైపుణ్యం పెంపొందించుకోవాలనీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం శాంపిల్ సేకరణ, తేమశాతం నిర్ధారణ, రైతులకు షెడ్యూలింగ్ తదితర వివరాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో మోపిదేవి ఏవో కె.హెబ్సిబా, వీరోడ్వలు, పీఏసీఎస్ సీఈవోలు, వీఏఏలు, డీఈవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## సమాజానికి సేవలు అందించడం అభినందనీయం



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** అమ్మంటే అందరికీ ఇష్టం సమాజానికి అమ్మలా సేవలు అందించే వారంటే అందరికీ మహా ఇష్టం. అటువంటిదే గుడివాడ కేంద్రంగా ఉన్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా బిల్డర్ మాటూరి రంగనాథ్, డాక్టర్ శ్రీవల్లి తమ వంతు సమాజానికి గణనీయంగా వినూత్న రీతిలో సేవలు అందించడం అభినందనీయం. గత 18 సంవత్సరాలుగా ఆస్కార్ లాంటి అవార్డులు గుడివాడ లో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నారు.. దానిలో బాగంగా 2025 విశిష్ట సేవా పురస్కారాలను శనివారం గుడివాడలోని నూతనంగా నిర్మిస్తున్న చిన్మయ అపార్ట్మెంట్ లో గుడివాడ ఖ్యాతిని నిలబెట్టేలా విద్యా,వైద్యం, ఉపాధి ఇతర సేవారంగాలలో తమ అమూల్యమైన సేవలందించిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులకు అమ్మ అందించిన పురస్కారాలు కన్నుల పండుగ గా జరిగాయి.అటువంటి అవార్డుల్లో ఒకటైన సేవారంగంలో విశేష సేవలందించిన హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి దివ్యాంగుల హోమ్ కార్యదర్శి మరీదు మాధవీలత కు అందించారు. మాధవీలత దివ్యాంగులకు అందించిన సేవలు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఆశాజ్యోతి హోమ్‌కు వెళితే హృదయం ద్రవిస్తుందని మదర్ థెరిస్సా గుర్తొస్తుందని అమ్మా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాటూరి రంగనాథ్ అన్నారు. సంఘ సేవకులు, పారిశ్రామిక వేత్త,ఆంధ్ర ప్రదేశ్ బి జె పి శాఖ ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాధవీ లత తో పాటు మరో 17 మంది సేవా తత్పరులకు ఘన సన్మానం చేసి జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, చిన్మయ అపార్ట్మెంట్స్ అధినేత మాటూరి రంగనాథ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకమైన కేక్ ను కట్ చేశారు. వంగా శ్రీనివాస్ ( వంశీ ), మల్లవల్లి శివ వెంకట సత్యనారాయణ బాబు ( కపర్ధి ) ఈ కార్యక్రమాకి వాఖ్యతలుగా వ్యవహరించి సభికులను రంజింప చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన కనపర్తి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, రాష్ట్ర పార్టీ నేత కనపర్తి శ్రీనివాసరావు శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసి కలిసినట్టు ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులను, నియోజకవర్గ సమస్యల గురించి కనపర్తి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించినట్లు తెలిసింది.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** సోలార్ ప్యానెల్స్ ఇన్‌స్టలేషన్ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో భాగంగా, జగ్గయ్యపేట ఇన్‌డోర్ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం, "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ ఎగ్జిబిషన్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపర్యావరణ హిత విద్యుత్ వినియోగం ప్రోత్సాహం సమయానుకూలమైన చర్యగా పేర్కొన్నారు. సూర్యశక్తి ఆధారిత పరికరాల వినియోగం భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన శక్తిని అందించడమే కాకుండా, కుటుంబాల విద్యుత్ వ్యయాలను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పునర్వినియోగ విద్యుత్ ప్రాజెక్టులు, సోలార్ ప్యానెల్ సబ్సిడీలు వంటి పథకాల ద్వారా ప్రజలు విస్తృతంగా లబ్ధి పొందాలని సూచించారు.సోలార్ ప్యానెల్స్, హోమ్ ఇన్‌వర్టర్లు, ఎనర్జీ సేవింగ్ లైట్స్, స్మార్ట్ మీటర్ల వంటి పరికరాల ప్రదర్శనను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారుల కృషిని అభినందించారు. నంది




గామ పట్టణ ప్రజలు ఇలాంటి పర్యావరణ హిత కార్యక్రమాలకు స్పందించి, ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, సిటీఓ అధికారులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివి సీమ ఆశాజ్యోతి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు



**నాగాయలంక అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** నాగాయలంక షిరిడి సాయిబాబా దేవస్థానం సమీపంలోని స్వర్గీయ మండల వెంకటకృష్ణా రావు శతజయంతి వేడుకలు ఉత్సాహవంతమైన మండలి అభిమానుల మధ్య కోలాహలముగా దీపావళి పండుగకు ముందు జరుగుతున్నవి. శనివారం స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కార్యక్రమాలలో భాగముగా నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి వెంకట నాగ మల్లికార్జున్ (చిన్నబాబ), టీ కొత్తపాలెం మాజీ సర్పంచ్ మెండు లక్ష్మణరావు, భారతీయ జనతా పార్టీ మండల ప్రెసిడెంట్ గుడివాడ శివాజీ, బావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్ మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో భాగంగా వెంకట కృష్ణారావు అభిమానుల మధ్య ఆయన చేసినసేవలను కొనియాడుతూ దివిసీమ ప్రాంతం ఉత్సాహ భరితమైన ఉండుటకు ఆనాడు ఆయన చేసిన దివిసీమ ప్రాంత వాసులకు అదృష్టం అని కొని ఆడినారు. అవినిగడ్డ బిజెపి అధ్యక్షులు, ఏడుకొండలు, తలశిల రామకృష్ణ(చౌదరిమాస్టర్) ఒక్కపట్ల వారి పాలెం సర్పంచి అంబటి శ్యాం ప్రసాద్ మార్కెటింగ్ యాడ్ సభ్యులు ఉప్పల ప్రసాద్, పిఎసిఎస్ సభ్యులు తాడేపల్లి వెంకట పాపారావు బండ్రెడ్డి బాలకృష్ణ, జనసేనపార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, ఈలచెట్లదిబ్బ గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు అవనిగడ్డ వెంకటేశ్వరరావు మాదివాడ, అర్జున్ రావు, రేమాల బాబురావు, పేర్ల భీమేశ్వరరావు తానంకి చంటి, శివశంకర్, మర్రిపాలెం మాజీ సర్పంచ్, బండ్రెడ్డి బోసు, ముమ్మారెడ్డి సురేష్, చందన సుబ్బారావు. కర్రా రవి, పీత వెంకటేశ్వరరావు, గరికిపాటి సుబ్రహ్మణ్యం, తమ్ము రామయ్య, శేఖర్ కూటమి నాయకులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశానుసారం జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు ( నాని) ఆయా గ్రామాలకు వెళ్లి అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి, జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన బుస్సు రమాదేవి, వెలగలేరు గ్రామానికి చెందిన సరిపల్లి అరుణ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు.తమ వైద్య చికిత్సలకు సంబంధించి ఆర్థిక సాయం మంజూరు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వెంటనే స్పందించారు. సత్వరమే ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థికసాయం మంజూరు చేయించారు. కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన బుస్సు రమాదేవి కి రూ.86,431 లు, వెలగలేరు గ్రామానికి చెందిన సరిపల్లి అరుణ కి రూ.41,112 ల సాయం చెక్కు రూపంలో మంజూరు కాగా, వారికి మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అందజేశారు. చెక్కుతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన లేఖను కూడా వారికి అందజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్, చెర్వా మాధవరం పిఎసిఎస్ అధ్యక్షులు రేపాని శ్రీనివాసరావు, వెలగలేరు పిఎసిఎస్ అధ్యక్షులు మంచినేని రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, స్వచ్ఛమైన గాలితోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. ఉపాధి పథకం ఆధ్వర్యంలో కాలుష్య రహిత వాతావరణానికి సైకిలింగ్ ఆవశ్యకత ప్రచారం చేస్తూ చేపట్టిన సైకిల్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల కొనుగోలుపై జీఎస్టీ తగ్గింపు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించే బైక్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు, ఎంపీడీఓ మరియాదేవి, ఎంఈఓలు అన్నపరెడ్డి పిచ్చియ్య, సనకా శ్రీకాంత్, రవాణా శాఖ అధికారి లోకనాధ ప్రసాద్, బిజేపీ నియోజకవర్గ కో–కన్వీనర్ తుంగల వెంకటగిరి, టీడీపీ మోపిదేవి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పీఏసీఎస్ చైర్మన్ యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, డాక్టర్ వంగర శేషగిరి, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ దీవి శ్రీను, రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, జీఎస్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రాళ్లపాడు ఘటనకు అధికారమదమే కారణం








అమరావతి, మేజర్ న్యూస్ : అధికార మదంతోనే రాళ్లపాడు ఘటన జరిగిందని బీసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారపార్టీ నాయకుడు వాహనంతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ ఘటనలో గాయపడి గుంటూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఈ ఘటనలో మృతి చెందిన మృతుని కుటుంబానికి రెండు లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాళ్లపాడు లాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు జీవితం అంతా రెండు నాల్కల ధోరణితోనే ఉందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో కూడా బిసిలపై అనేక దాడులు జరిగాయన్నారు. ఆ దాడులను చంద్రబాబు నాయుడు రాజకీయం కోసం వాడుకున్నారని దుయ్యబట్టారు. బిసి బిడ్డ అమరనాథ్ గౌడ్ హత్యని, దళిత డాక్టర్ సుధాకర్ హత్యను చంద్రబాబు తన రాజకీయానికి వాడుకోవడం దారుణమన్నారు. చంద్రబాబు పాలనలో అయితే బిసిలు, దళితులతో పాటు అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చిన సామాజికవర్గాలపైనా దాడులు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు నేరాలు అరికట్టకుండా ప్రకటనలకే పరిమితం అవుతున్నారన్నారు. మార్పు కోసం వచ్చానన్న పవన్... సొంత సామాజికవర్గంపై దాడులు జరుగుతుంటే ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు.

### దాసరి రాముని పరామర్శించిన రామచంద్రయాదవ్

కాపు, తెలగ, బలిజ సమైక్య జెఏసి ఛైర్మన్ దాసరి రామును... రామచంద్రయాదవ్ పరామర్శించారు. ఇటీవల దాసరి రాము కుమార్తె దాసరి శేషసాయి ప్రియాంక అకాల మరణం చెందారు. దీంతో వారి ఇంటికి వెళ్లి శేషసాయి ప్రియాంకకు నివాళులర్పించి, దాసరి రామును పరామర్శించారు. అంతకు ముందు ఆయన తిరుపతి కార్పొరేటర్ అన్నా సంధ్యా యాదవ్ ను పరామర్శించారు. ఇటీవల సంధ్య భర్త డాక్టర్ కిషోర్, వారి కుమార్తె ప్రమాదంలో మరణించారు. గుంటూరులోని వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించి సంధ్య యాదవ్ ను పరామర్శించారు.

### గూగుల్ రాకతో వైకాపా కడుపుమంట

# యువత భవిష్యత్తుపై రాజకీయాలు ఎందుకు?

### టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్



విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ : విశాఖలో గూగుల్ డేటా సెంటర్ రాకను రాష్ట్ర ప్రజలంతా హర్షంగా స్వాగతిస్తుంటే, అభివృద్ధి మాట వినగానే భయపడే వైకాపా నేతలు మాత్రం గూగుల్ రాకపై వ్యతిరేక స్వరాలు వినిపించడం దురదృష్టకరమని టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ విమర్శించారు. శనివారం ఉదయం గద్దె క్రాంతి కుమార్ మీడియా వారితో మాట్లాడుతూ గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ రాష్ట్రంలో అడుగుపెట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ యువతకు ఐటీ రంగంలో వేలాది ఉద్యోగావకాశాలు లభించబోతున్నాయని తెలిపారు. గూగుల్ రాకను రాష్ట్ర ప్రజలందరూ గర్వకారణం భావిస్తుంటే, రాష్ట్ర అభివృద్ధి నచ్చని వైకాపా నేతలు కడుపుమంటతో విషయం చిమ్ముతున్నారని, యువతకు ఉద్యోగాలు రావడం కూడా వారికి ఇష్టం లేదా? అని గద్దె క్రాంతి కుమార్ ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వంలో ఐటీ శాఖ స్థాయి ఎంత తక్కువగా ఉందో, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఐటీ మంత్రి నారా లోకేష్ స్థాయి ఎంత ఉన్నతంగా ఉందో ప్రజలు బాగా గమనిస్తున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఐటీ మంత్రి లోకేష్ పనితీరును విజనరీని ప్రశంసిస్తున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు ఐటీ పరిశ్రమలను తీసుకువచ్చి, ఆ నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టారని గుర్తుచేశారు. ఇప్పుడు లోకేష్ ఆధ్వర్యంలో గూగుల్ విశాఖకు రాకతో ఆంధ్రప్రదేశ్ ఐటీ మ్యాప్‌పై స్థానం సంపాదించబోతోందన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో నడిపిస్తూ ముందుకు సాగుతోందని గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు.

# సోలార్ విద్యుత్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్తును ఉపయోగించాలని, సోలార్ విద్యుత్ ఉపయోగంలో నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద పీఎం సూర్య ఘర్ 300వ ప్లాంట్ మంజూరు సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 132/33 కేవీ సబ్ స్టేషన్ పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలు, సబ్సిడీ వివరాల కరపత్రాలు ఆవిష్కరించారు. 300వ పీఎం సూర్య ఘర్ ప్లాంట్ లబ్ధిదారు విస్సంశెట్టి శర్వాణికి సబ్సిడీ మంజూరు పత్రాలు అందచేశారు. అవనిగడ్డ సబ్ డివిజనులో 300ల సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్స్ ఏర్పాటు లక్ష్యం సాధించిన సందర్భంగా లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాలు చవిచూసే దివిసీమలో గాలులు వీచిన ప్రతిసారి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా, అంతరాయము లేని విద్యుత్ సరఫరా కోసం ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వయంగా తమ ఇంటికే సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా కలిగిన ప్రయోజనం వివరించారు. 1957లోనే మచిలీపట్నం ఎంపీగా అవనిగడ్డకు విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత మండలి వెంకట కృష్ణారావుకే దక్కిందన్నారు. 1960లో ఎదురుమొండిలో పంపింగ్ స్కీమ్ ఏర్పాటు చేసి, దీవులతో పాటు నాగాయలంకకు విద్యుత్ తెచ్చారని తెలిపారు. 1977 అక్టోబర్ నెలలో కోడూరుకు కరెంట్ తెచ్చారని వివరించారు. అదే సంవత్సరం నవంబరులో వచ్చిన దివిసీమ ఉప్పెనకు విద్యుత్ లైన్లు ధ్వంసం కాగా, దివిసీమ పునర్నిర్మాణ పనుల్లో భాగంగా తీర గ్రామాన్నిటితో సహా నియోజకవర్గం మొత్తానికి రాష్ట్ర మంత్రిగా విద్యుత్ సౌకర్యాలు కల్పించిన చరిత్ర కృష్ణారావు స్వంతమన్నారు. నియోజకవర్గంలో పెరిగిన విద్యుత్ లోడ్ సమస్య పరిష్కారం కోసం తాను ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా అవనిగడ్డకు 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో శంకుస్థాపన చేయించినట్లు తెలిపారు. తద్వారా నియోజకవర్గంలో విద్యుత్ సౌకర్య కల్పన, విస్తరణ, బలోపేతానికి తమ కృషిని వివరించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ పథకాన్ని అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాల్లో క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి తీర గ్రామాలతో సహా పీఎం సూర్య ఘర్ పథకం వినియోగదారుల సంఖ్యను 300లకు చేర్చిన విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.78వేలు సబ్సిడీ ఇస్తోందని, ఎస్సీ, ఎస్టీలకు రెండు కిలో వాట్ల సోలార్ ప్లాంట్ ఉచితంగా ఇస్తోందని తెలిపారు. దీనికి తోడు సోలార్ ప్లాంట్ కొనుగోలుపై జీఎస్టీ కూడా కేంద్ర ప్రభుత్వం 12శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించి మరింత తక్కువ ధరకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకుని సోలార్ విద్యుత్ వినియోగంలో అవనిగడ్డ నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ భీమా సుధాకర్, డీఈఈ నడకుదుటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, డీసీటీఓ స్వరూపరాణి, ఏఈఈలు జీ.వెంకటరాజు, తోట ప్రసాద్, గోపిచందు, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు రూ.16,00,258లను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన లబ్ధి చెక్కులను అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటికి 682 మందికి రూ.5,05,34,621 సహాయం అందచేసినట్లు వివరించారు. వైద్య ఖర్చుల కోసం పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం కోసం చేసే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తూ కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, మాజీ సర్పంచ్ అద్దంకి పాండురంగారావు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్రావ్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి




అవనిగడ్డ మేజర్ న్యూస్ : గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ డాక్టర్ దాసరి విజయ్ కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ పులిగడ్డ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని కోరారు. గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నా వాటిని మా దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే విధంగా చేస్తామని అన్నారు, గ్రామస్తులకు వచ్చి అధికారులు చెప్పే విషయాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బి అనిత, సచివాలయం ఉద్యోగులు, హెల్త్ డిపార్ట్మెంట్ పుష్ప దీవెన,ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్లు, డ్వాక్రా సిసి, బుక్ కీపరులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

## స్వచ్ఛ రథాలను సద్వినియోగం చేసుకోండి



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ప్రజలు స్వచ్ఛ రథాలను సద్వినియోగం చేసుకుని పొడి చెత్త ఇచ్చి బదులుగా నిత్యావసర సరుకులు తీసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి గ్రామ పంచాయతీల కోసం ఎంపిక చేసిన స్వచ్ఛ రథాలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొడి చెత్త డంపింగ్ యార్డుకు చేరకుండా రీ సైక్లింగ్ ప్రక్రియకు వెళ్ళటం ద్వారా పర్యావరణానికి మేలు చేయాలనే సత్సంకల్పంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తమ గృహాలు, దుకాణాల్లోని పొడి చెత్తను ఆరు బయట పారవేయకుండా స్వచ్ఛ రథాలకు అందించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీడీఓ మరియాదేవి, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, కైతేపల్లి అంకాలు, పంచాయతీ ఈఓలు తోట శ్రీనివాసరావు, పీవీ మాధవేంద్రరావు, పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# చీకటిపై వెలుగు సాధించిన విజయానికి గుర్తు దీపావళి

## శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి వేడుకలలో ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించి, దీపావళి ఆవశ్యకతను టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు. శ్రీకృష్ణుడు నరకాసురున్ని సంహరించిన తర్వాత ప్రజలందరు ఆనందంతో జరుపుకుంటారు. చీకటిని పారద్రోలడానికి ఇళ్ళ ముందు దీపాలు తోరణాలు, వెలిగిస్తారు. బాణాసంచా కాల్చడం, స్వీట్లు పంచుకోవడం చేస్తారు. క్రాకర్లు కాల్చేటప్పుడు పర్యావరణ కాలుష్యం, ధ్వని కాలుష్యం లేకుండా సహజశక్తి కలిగిన గ్రీన్ కాకర్లను కాల్చాలి. ఇంటి బయట, ఖాళీ ప్రదేశాల్లో మైదానాలలో కాల్చాలి ప్రతిఒక్కరు కాటన్ దుస్తులు మాత్రమే ధరించి, పెద్దల పర్యవేక్షణలో కాల్చాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు స్పందించేందుకు బకెట్ నీరు, లేదా ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తీయని నేతి మిఠాయిలతో, వెలుగొందే టపాసులలో అందరూ కలిసి నవ్వుతూ సంతోషంతో దీపావళి జరుపుకోవాలని కోరుకుంటున్నామని ఉద్ఘాటించారు. విద్యార్థులు వారి వారి ఆనందాన్ని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ క్రాకర్లు కాల్చారు. ఈ కార్యక్రమంలో ఈ జి.ఎం.ఎం మురళి కృష్ణ, ఆర్.వి.జె.రాజేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ సురేష్, ఇనార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో దీపావళి వేడుకలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్స్ ఐడియల్ స్కూల్ లో దీపావళి వేడుకలను విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు, టీచర్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతం. ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక. పిల్లలు దీపావళి సారాన్ని తెలుసుకుని, పర్యావరణాన్ని కాపాడుతూ పటాకులు పేల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. రసాయనాల వాడకాన్ని తగ్గించి పచ్చదనంతో పండుగ జరుపుకోవాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధాకరరెడ్డి, టీచర్లు పాల్గొని విద్యార్థులతో కలసి దీపాల కాంతుల్లో ఆనందాన్ని పంచుకున్నారు. స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

# మహిళల శక్తికి దర్పణం.. సప్తశక్తి సంగమం...





**విజయవాడ మేజర్ న్యూస్ :** మహిళలలో నిగూఢంగా ఉన్న అంతర్గత శక్తులను సక్రమ మార్గంలో వినియోగిస్తే ఒక నైతికవర్తన కలిగిన సమాజం అద్భుతంగా రూపొందుతుందని డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శిరీష అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఎనికేపాడు విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల మాతృమూర్తులతో రామవరప్పాడు అంకమ్మ తల్లి దేవస్థానంలో "సప్తశక్తి సంగమం" కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి భారతీయ మహిళలో అంతర్గతంగా ఉండే మాతృశక్తి, విద్యాశక్తి, సేవాశక్తి, ధార్మికశక్తి, సాంస్కృతికశక్తి, సామాజికశక్తి, సంఘటనాశక్తులను ప్రతి మహిళ దేశం కోసం వినియోగించాలని కోరారు. ప్రధానంగా భారతదేశం ప్రపంచంలోనే మరి ఏ దేశంలోనూ మహిళలకు లేని ఒక ఉత్కృష్టమైన గౌరవాన్ని ఇచ్చిందన్నారు. ఇటువంటి గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు మరే దేశంలోనూ లేవని గుర్తు చేశారు. ఒక అద్భుతమైన కుటుంబ వ్యవస్థ కారణంగా దేశంలో మహిళలు తమ తమ కుటుంబాలలో గొప్ప శక్తివంతులుగా ఉన్నారని పేర్కొన్నారు. ఇటువంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మహిళలపై ఉందన్నారు. ఈ సందర్భంగా అంకమ్మ తల్లి దేవస్థానంలో పెద్ద ఎత్తున మహిళలు భజనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ, సహ ప్రధానోపాధ్యాయులు జి. రామాంజనేయులు, పిఎస్ఎన్ మూర్తి, సీతామహాలక్ష్మి తదితరులతో సహా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థకు చెందిన పలువురు మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత ఉద్యోగులపై వేధింపులు ఆపాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ దేశవ్యాప్తంగా దళిత ఉద్యోగులు, అధికారులపై పెరిగిపోతున్న కుల వివక్ష అవమానాలు, వేధింపులను తక్షణమే ప్రభుత్వాలు ఆపేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గం తీర్మానించింది. శనివారం బి విజయవాడ కళాక్షేత్రం వద్దనున్న రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బల్లారపు జగదీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిమాండ్ చేశారు. హర్యానాకు చెందిన దళితుడైన అడిషనల్ డీజీపీ వై.పురాన్ కుమార్ ఐపీఎస్, తన మరణ వాంగ్మూలంలో కులవివక్షతలే తన మరణానికి కారణమని వ్రాతపూర్వకంగా తెలిపి ఆత్మహత్య చేసుకోవడమే దళితుల పట్ల చూపే తీవ్ర వివక్షతకు అతిపెద్ద తార్కాణం. వారి ఆత్మహత్యపై నిష్పాక్షికమైన సమగ్ర విచారణ జరిపించి, అందుకు కారకులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ మిషన్ డిమాండ్ చేసింది. ఇదే విధంగా అనేకమంది కేంద్ర- రాష్ట్ర స్థాయి సీనియర్ ఉద్యోగులు- ఐఏఎస్, ఐపిఎస్, ఐటిఎస్ తదితర ఆఫీసర్లు కూడా తమ ట్రాన్స్ఫర్లు-పోస్టింగులు- ప్రమోషన్లలో కులవిపక్ష స్పష్టంగా కనిపిస్తోందని వారు బయటకు చెప్పకపోయినా లోలోపల మనోవేదనతో ఎంతగానో కృంగిపోతున్నారన్నారు. దళిత అధికారుల పరిస్థితే ఆ విధంగా ఉంటే, నేటి సమాజంలో సాధారణ దళితుల జీవన స్థితిగతులు ఎంత అధ్వానంగా ఉంటాయో అర్థంచేసుకోవచ్చని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లవుతున్న ప్రభుత్వ వివిధ శాఖలలో పని చేస్తున్న దళిత ఉద్యోగులపై ఇంకనూ కుల వివక్ష చూపడం- అవమానాలకు గురి చేయడం చాలా దారుణమన్నారు. ఇకపై దళిత ఉద్యోగులపై కుల వివక్షపూరిత వేధింపులు ఇలాగే కొనసాగితే, దళిత జాతి యావత్తు విజృంభిస్తుందని, అంబేద్కర్ మిషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ హెచ్చరించింది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కిషోర్ బాబు, కోశాధికారి బాలాజీ, కార్యవర్గ సభ్యులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డిలో ఘనంగా దీపావళి వేడుకలు



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** కొమ్మారెడ్డి పాఠశాలలో ముందస్తుగా దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగవల్లికలను పువ్వులు, దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ వేడుకలో ఎల్కేజీ నుండి 5 వ తరగతి వరకు గల విద్యార్థులు తమ చిట్టి చిట్టి చేతులతో వివిధ ఆకర్షణీయమైన దీపపు ప్రమిదలను, వివిధ రకాల దీపావళికి సంబంధించిన గ్రీటింగ్ కార్డులను తయారుచేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సత్యభామ నరకాసురుడు అనే రాక్షసుని వధించడం ద్వారా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటామని, విద్యార్థులు బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సాధ్యమైనంత వరకు బాణసంచా వినియోగాన్ని తగ్గించి, దీపాలను వెలిగించి దీపావళి పండుగను జరుపుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడానికి దోహద పడిన వారమౌతామని తెలియజేశారు. విద్యార్థులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ,యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999